సోమవారం, ఏప్రిల్ 15, 2024

4 PM

# సినాదం

నిఖార్సైన జర్నలిజం

Smart Edition



ఊహాగానాలకు
## చెక్
- నటి పరిణీతి చోప్రా

02



## పసుపుకు కాంగ్రెస్ సిద్ధం...

నిజామాబాద్, ఏప్రిల్ 15: నిజామాబాద్‌లో పసుపు బోర్డుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలోని రిటైర్డ్ ప్రొఫెసర్ విద్యాసాగర్ నివాసంలో అల్పాహారం చేసిన జీవన్ రెడ్డి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విరుచుకుపడ్డారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని చెప్పిన అర్వింద్ ఐదు సంవత్సరాలు గడిచినా బోర్డ్ తేలేదని విమర్శించారు. రుణమాఫీ, పసుపు బోర్డ్, చెక్కర కర్మాగారం ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని అన్నారు.

02

# మరో 9 రోజులు...
## జ్యూడీషియల్ కస్టడీ..

### కోర్టు వార్నింగ్..

దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కోర్టు ప్రాంగణంలో మీడియాతో కవిత మాట్లాడంపై.. ఆమె తరపు న్యాయవాది మోహిత్‌రావును సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా ప్రశ్నించారు.మీడియా అడిగితే మాట్లాడారని న్యాయమూర్తికి వివరించారు. ' కవిత ఏం చెప్పాలనుకున్నా.. విచారణ సమయంలో సీబీఐకి చెప్పాలి. ఒకవేళ మాట్లాడాలి అనుకుంటే కోర్టు బయట మాట్లాడాలి తప్ప.. కోర్టు ఆవరణలో, కారిడార్లలో మాట్లాడవద్దని ఆ విధంగా సూచించండి' కవిత లాయర్ మోహిత్‌రావుకు న్యాయమూర్తి ఆదేశించారు.

**కవితకు సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి స్ట్రాంగ్ వార్నింగ్**

**బెయిల్ ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు**

**మరో 9 రోజులు జ్యూడీషియల్ కస్టడీ..**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న కవిత .. మరోసారి రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. సీబీఐ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు కవిత. ఆమె తరపున న్యాయవాదులు కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో కవితకు.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న కవిత . మరోసారి రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. సీబీఐ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు కవిత. ఆమె తరపున న్యాయవాదులు కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో కవితకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరారు. లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటి జ్యూడీషియల్ కస్టడీలో ఉన్న కవితను ఏప్రిల్ 11వ తేదీన సీబీఐ అరెస్ట్ చేసింది. అనంతరం కోర్టులో హాజరుపరచగా.. మూడు రోజులపాటు సీబీఐ కస్టడీకి కవితను అప్పగిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఈ మూడు రోజులు లిక్కర్ స్కామ్‌పై కవితను విచారించారు సీబీఐ అధికారులు.



### మరో 9 రోజులు జ్యూడీషియల్ కస్టడీ..

సీబీఐకి ఇచ్చిన మూడు రోజుల కస్టడీ నేటితో ముగియగా.. సీబీఐ అధికారులు కవితను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. అయితే, వాదనలు విన్న ధర్మాసనం.. కవితను మరో 9 రోజులు జ్యూడీషియల్ కస్టడీకి అప్పగిస్తూ తీర్పునిచ్చింది. దీంతో కవితను తీహార్ జైలుకు తరలించారు సీబీఐ అధికారులు. ఈ నేపథ్యంలోనే.. కవిత తరఫు న్యాయవాదులు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు

### కేజ్రీవాల్‌కు డబుల్ షాక్..



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులోనూ నిరాశే ఎదురైంది. కేజ్రీవాల్‌కు అత్యున్నత న్యాయ స్థానంలోనూ ఊరట లభించలేదు. ఈడీ అరెస్ట్‌పై కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. ఈ అరెస్ట్ ఛాలెంజ్ పిటిషన్‌ను ఏప్రిల్ 29న విచారిస్తానని జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం స్పష్టం చేసింది.

## రాళ్ల దాడిపై..
### జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు



02

ఏపీలో కూడా కాంగ్రెస్అ ధికారంలోకి రావాలని.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాళ్లతో కొట్టుకునే వ్యవస్థ ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో స్వయం పాలన వచ్చింది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడంతోనేనని జగ్గారెడ్డి చెప్పారు. ఏపీ సీఎం మీ దగ్గరే ఉన్నారని మీ గల్లీల్లోనే తిరుగుతున్నారని అన్నారు. దేశంలో అన్ని వస్తువుల ధరలు పెరిగి పట్టపగలే చుక్కలు చూస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. రాముడు లీడర్ కాదు.. దేవుడని అన్నారు.65 సంవత్సరాల్లో చేసిన అప్పును.. కేవలం 9 ఏళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డబుల్ చేశారని మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అప్పులను డబుల్ చేయడమా? అని ప్రశ్నించారు.

### చిత్రపటాలు పంచడమేనా..
# బీజేపీ చేసే పని..?
### నిప్పులు చెరిగిన హరీశ్‌రావు

- మరి బీజేపీ ఏం చేసిందో చెప్పగలుగుతారా..?
- బీజేపీ నాయకులు మాటలతో మాయ చేయాలని చూస్తున్నారు..

కొడంగల్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపోళ్లకు చెప్పుకోవడానికి పథకాలు లేవు కనుక చిత్రపటాలు, క్యాలెండర్లు, బ్యాగులు చీరలు పంచుతున్నారు. ఇదేనా బీజేపీ చేసే పని..? అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కొడంగల్‌లో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.



02

## ఏసీబీ వలలో అవినీతి తిమింగలాలు..

హైదరాబాద్ : లంచం తీసుకుంటూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పలువురు అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు. నిందితులపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరా ల్లోకి వెళ్తే.. హాస్పిటల్‌లో ఫార్మసీకి అనుమతి ఇచ్చేందుకు నల్లగొండ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్సో మశేఖర్ రూ. 18 వేలు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు సోమశేఖర్‌కు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# నిజామాబాద్‌లో పసుపుబోర్డుకు కాంగ్రెస్ సిద్ధం...

**నిజామాబాద్, ఏప్రిల్ 15:** నిజామాబాద్‌లో పసుపు బోర్డుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలోని రిటైర్డ్ ప్రొఫెసర్ విద్యాసాగర్ నివాసంలో అల్పాహారం చేసిన జీవన్ రెడ్డి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విరుచుకుపడ్డారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని చెప్పిన అర్వింద్ ఐదు సంవత్సరాలు గడిచినా బోర్డ్ తేలేదని విమర్శించారు. రుణమాఫీ, పసుపు బోర్డ్, చెక్కర కర్మాగారం ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని అన్నారు.



స్థానిక మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిజామాబాద్ రూరల్‌ను అభివృద్ధి చేయలేదని వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ యూనివర్సిటీ, మెడికల్ కళాశాలను కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిందని తెలిపారు. బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ చైర్మన్‌గా ఉండి మహిళలకు ఉచిత ప్రయాణం ఎందుకు ఆలోచన చేయలేదని ప్రశ్నించారు. ఎంపీగా గెలిచిన వెంటనే మహిళా డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బీడీ మహిళ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా ఫించన్లు అందిస్తామన్నారు. సారగపూర్ సహకార సంఘం చెక్కర పరిశ్రమ ప్రారంభిస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు

## పాఠశాలకు తాళం..
## బయటే వేచి ఉన్న విద్యార్థులు



హైదరాబాద్ : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని జెడ్పీ హెచ్ ఎస్ పెట్రోల్ పంపు ప్రభుత్వ పాఠశాలకు ఓ కాంట్రాక్టర్ తాళం వేశాడు. దీంతో విద్యార్థులు విద్యార్థులు బయటే వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. సదరు కాంట్రాక్టర్ నూతన స్కూల్ బిల్డింగ్ నిర్మించి 8 నెలలు అవుతున్నట్లు తెలిసింది. కాగా, ఇప్పటి వరకు రూ.97 లక్షల నిర్మాణ బిల్లులు ఇవ్వడం లేదనే ఆవేదనతో పాఠశాలకు తాళం వేశాడు. సమస్యను త్వరగా పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆ రోజు స్కూల్స్ సెలవు..



శ్రీరాముడి జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం శ్రీరామనవమికి సెలవు ప్రకటించింది. అధికారిక క్యాలెండర్ ప్రకారం ఏప్రిల్ 17వ తేదీ బుధవారం సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ హైదరాబాద్ లో శ్రీరామనవమి శోభాయాత్రకు నేతృత్వం వహిస్తున్నారు. హైదరాబాద్ ధూల్ పేట నుంచి మొదలయ్యే శోభాయాత్రకు నేతృత్వం వహించనున్నాడు రాజాసింగ్. ఇటీవల ఆయన యాత్ర కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ధూల్ పేటలోని ఆకాశపురి హనుమాన్ ఆలయం నుంచి తలపెట్టిన భారీ ఊరేగింపును విజయవంతం చేసేందుకు స్వచ్ఛంద సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సోషల్ మీడియా ద్వారా తెలిపారు. కాగా శ్రీరామనవమి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆరోజు రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలే కాకుండా విద్యాసంస్థలు పూర్తిగా బంద్ అవుతాయి. ఈ సెలవుదినాన్ని సాధారణ సెలవుదినంగా పేర్కొంది. కాగా హైదరాబాద్ లో శ్రీరామనవమి శోభాయాత్రను పురస్కరించుకుని నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. అయితే రాజాసింగ్ యాత్ర సందర్భంగా పోలీసులు ఆయా మార్గాల్లో అలర్ట్ కానున్నారు. అయితే ప్రతి సంవత్సరం చైత్ర శుక్ల పక్షం తొమ్మిదవ రోజున శ్రీరామనవమి జరుపుకుంటారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న శ్రీరామనవమి జరుపుకోనున్నారు. హిందూ విశ్వాసాల ప్రకారం శ్రీరాముడు ఈ పవిత్రమైన రోజున జన్మించాడు. కాబట్టి, దేశం మొత్తం శ్రీరామనవమిని అత్యంత వైభవంగా జరుపుకుంటుంది. దాదాపు 500 ఏళ్ల తర్వాత శ్రీరాముడు తన జన్మస్థలానికి తిరిగి రావడంతో అయోధ్యలో రాబోయే పండుగకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది భక్తులు అయోధ్యకు చేరుకుని శ్రీరామ జన్మభూమి మందిరంలో శ్రీరాముడి దర్శనం పొందుతారని అంచనా. దీంతో అయోధ్య ట్రస్టు నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు డబుల్ షాక్..

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులోనూ నిరాశే ఎదురైంది. కేజ్రీవాల్‌కు అత్యున్నత న్యాయ స్థానంలోనూ ఊరట లభించలేదు. ఈడీ అరెస్ట్‌పై కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. ఈ అరెస్ట్ ఛాలెంజ్ పిటిషన్‌ను ఏప్రిల్ 29న విచారిస్తానని జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం స్పష్టం చేసింది. అదే సమయంలో కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఈడీకి నోటిసులు జారీ చేసింది సుప్రీం ధర్మాసనం. ఏప్రిల్ 24వ తేదీ లోపు సమాధానం చెప్పాలని ఈడీని ఆదేశించింది సుప్రీంకోర్టు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేయాలంది.
ఈడీ అరెస్ట్, ట్రయిల్ కోర్టు కస్టడీని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు.



అంతకుముందు.. కూడా తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో, ఢిల్లీ హైకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను రెండు కోర్టులు తిరస్కరించగా.. ఇప్పుడు సుప్రీంకోర్టు సైతం విచారణను తరువాత చేస్తానని చెప్పింది. దీంతో కేజ్రీవాల్ మరికొన్ని రోజులు జైల్లో ఉండక తప్పని పరిస్థితి ఏర్పడింది.

కస్టడీ పొడగింపు..
ఇదిలాఉంటే.. ఢిల్లీ లిక్కర్ కేసులో సీఎం కేజ్రీవాల్‌కు ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించింది రౌస్ అవెన్యూ కోర్టు. కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. దీంతో ఆయన్ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరుపరిచారు అధికారులు.

కవితకు జ్యుడీషియల్ కస్టడీ..
లిక్కర్ స్కామ్ కేసులోనే ఎమ్మెల్సీ కవితను కూడా సీబీఐ అరెస్ట్ చేసింది. ఈ కేసులో సీబీఐ మూడు రోజుల కస్టడీ ముగియగా.. ఇప్పుడు మరో 9 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి ఇస్తూ రౌస్ అవెన్యూకోర్టు తీర్పునిచ్చింది

# కాంగ్రెస్ పార్టీ 100 రోజుల వైఫల్యాలపై పోస్టు కార్డు ఉద్యమం..
## సీఎంకు లేఖలు రాసిన సిద్దిపేట రైతులు

**సిద్దిపేట :** కాంగ్రెస్ పార్టీ 100 రోజుల వైఫల్యాలపై రైతులు పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిద్దిపేట రైతులు లేఖలు రాశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజాస్వామ్య పంథాలో సిద్దిపేట రైతులు నిరసన తెలుపుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు హామీలు అమలు చేయాలి. లేని పక్షం లో ఎంపీ ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెప్తాం అని రైతులు హెచ్చరించారు.

బీఆర్ఎస్ మద్దతు..
రైతుల పోస్టు కార్డు ఉద్యమానికి బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికారు. సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డ్‌లో, సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో, చిన్న కోడూర్ మండలం మార్కెట్



యార్డ్‌లో రైతులు స్వచ్ఛందంగా సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు రాశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి రైతు హామీలు అమలు చేయకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదనను సీఎం రేవంత్‌కు తెలిపారు.

రైతులకు ఇచ్చిన హామీలు..
-వరి ధాన్యానికి రూ. 500 బోనస్
-రైతు భరోసా రూ. 10,000లకి బదులు రూ. 15000
-రైతు కూలీలకు రూ. 12000..
-రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు..
-రైతు బీమా..
-వర్షాలు రాక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారంగా రూ. 25000..

ఈ హామీలను వెంటనే అమలు చేసి రైతు సోదరులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు రాసి పంపారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ఎంపీ ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెపుతాం అని హెచ్చరించారు.

# చిత్రపటాలు పంచడమేనా.. బీజేపీ చేసే పని..?
## నిప్పులు చెరిగిన హరీశ్‌రావు

**కొడంగల్ :** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపోళ్లకు చెప్పుకోవడానికి పథకాలు లేవు కనుక చిత్రపటాలు, క్యాలెండర్లు, బ్యాగులు చీరలు పంచుతున్నారు. ఇదేనా బీజేపీ చేసే పని..? అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కొడంగల్‌లో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.
గెలిచినా.. ఓడినా ప్రజల మధ్య ఉండే పార్టీ బీఆర్ఎస్ పార్టీ. ఓడిపోతే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు పోరాడుతున్నాం. ప్రజల మధ్యలోనే ఉంటాం. ప్రజల కోసం పని చేసే పార్టీ బీఆర్ఎస్. ఈ ఎన్నికల్లో ఆలోచించాలి. కాంగ్రెస్, బీజేపీ ఓట్లు వేయమని అడుగుతున్నారు. పదేండ్ల బీజేపీ, పదేండ్ల బీఆర్ఎస్ పాలన చూశారు. బీఆర్ఎస్ ఏం చేసింది అని అడిగితే 100 స్కీమ్‌లు చెప్తారు. రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి.. ఇలా వంద పథకాల పేర్లు మీరు చెప్పగలుగుతారు అని హరీశ్‌రావు తెలిపారు.

**మరి బీజేపీ ఏం చేసిందో చెప్పగలుగుతారా..?**
మరి బీజేపీ ఏం చేసిందో చెప్పగలుగుతారా..? ప్రచారానికి గ్రామాల్లోకి వచ్చే బీజేపీ నాయకులకు నిలదీయండి. దళితులకు, గిరిజనులకు, రైతులకు, పేదలకు మంచి పని చేయలేదు. కొన్ని పనులైతే చేసింది.. పెట్రోల్ డిజీల్ ధర పెంచింది. అదే విధంగా గ్యాస్ సిలిండర్ ధర రూ. 1000 పెంచారు. ఎన్నికలు వచ్చాయంటే వంద దించారు. మనం ఏమన్న అమాయకులమా..? చెవుల్లో ఏమన్న పువ్వులు పెట్టుకున్నామా..? నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెరిగిన ధరలతో పేదల నడ్డి విరిచింది ఈ బీజేపీ ప్రభుత్వం. పేదలు బతకడం కష్టమైంది. ఆకలి నిరుద్యోగం, పేదరికం పెరిగింది. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఈ పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండే. నిరుద్యోగులను బీజేపీ మోసం చేసింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

**బీజేపీ నాయకులు మాటలతో మాయ చేయాలని చూస్తున్నారు..**
బీజేపీ నాయకులకు చెప్పుకోవడానికి పథకాలు లేవు కనుక చిత్రపటాలు, క్యాలెండర్లు, బ్యాగులు, చీరలు పంచుతున్నారు. ఇదేనా బీజేపీ చేసే పని..? దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు ఇస్తే.. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. దేశంలోని ఆయా రాష్ట్రాలకు 157 నర్సింగ్ కాలేజీలు ఇస్తే తెలంగాణకు మొండి చేయి చూపించారు. పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వకుండా మోసం చేసింది. గత ఎంపీ ఎన్నికల్లో మోదీ మహబూబ్‌నగర్ వచ్చి పాలమూరు %-% రంగారెడ్డి పూర్తి చేస్తామని చెప్పి కనీసం అనుమతి ఇవ్వలేదు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బీజేపీ నాయకులు మాటలతో మాయ చేయాలని చూస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు హరీశ్‌రావు సూచించారు




## ఆ ప్రేమకు గుండె నిండిపోయింది..

ప్రముఖ పంజాబీ గాయకుడు అమర్ సింగ్ చంకీల 27 ఏళ్ల వయసులోనే హత్యకు గురైన సంగతి తెలిసిందే! ఆయన జీవితం ఆధారంగా 'అమర్‌సింగ్ చంకీల' చిత్రాన్ని తెరకెక్కించారు . ప్రియాంక చోప్రా సోదరిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నటి పరిణీతి చోప్రా. ఆప్ యువ నాయకుడు రాఘవ్ చద్దాను గతేడాది ఆమె వివాహం చేసుకొన్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు స్వస్తి చెబుతారని అంతా భావించారు. కానీ తాజా పోస్ట్‌తో ఆ ఆ ఊహాగానాలకు చెక్ పెట్టారు పరి.

## కవిత రిమాండ్ అప్లికేషన్‌లో
# సీబీఐ ఏం చెప్పిందంటే...

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. నేటితో మూడు రోజుల కస్టడీ ముగియడంతో కవితను ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో సీబీఐ అధికారులు హాజరుపరిచారు. 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలంటూ కోర్టును సీబీఐ కోరింది. ఈ క్రమంలో తొమ్మిది రోజుల పాటు అంటే ఈనెల 23 వరకు జ్యుడీషియల్ కస్టడీకి కోర్టు అనుమతించింది. అయితే...14 రోజులు కవితను కస్టడీకి ఇవ్వాలంటూ సీబీఐ రిమాండ్ అప్లికేషన్‌లో పలు అంశాలను ప్రస్తావించింది. మూడు రోజుల సీబీఐ కస్టడీలో కవిత విచారణకు సహకరించలేదని అందులో పేర్కొంది

# రెచ్చిపోయిన దోపిడీ దొంగలు..
## ఓ వ్యక్తిని ఆటోలో ఎక్కించుకుని..

కోకాపేటలో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఆటో కోసం వేచి చూస్తున్న వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. ఆటోలో ఎక్కించుకొని మరీ దోపిడీ దొంగలు వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. బాధితుడి జేబులో ఉన్న నాలుగున్నర వేల రూపాయల నగదును తీసుకొని ఆటోలో నుంచి తోసేసి వెళ్లిపోయారు. కోకాపేటలో రెచ్చిపోయిన దోపిడీ దొంగలు.. ఓ వ్యక్తిని ఆటోలో ఎక్కించుకుని..హైదరాబాద్: కోకాపేటలో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఆటో కోసం వేచి చూస్తున్న వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. ఆటోలో ఎక్కించుకొని మరీ దోపిడీ దొంగలు వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. బాధితుడి జేబులో ఉన్న నాలుగున్నర వేల రూపాయల నగదును తీసుకొని ఆటోలో నుంచి తోసేసి వెళ్లిపోయారు. బాధితుడు నార్సింగి పోలీసుల (%ూశీశ్రీఱషవ%)కు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆటోలో ముగ్గురు వచ్చినట్లు గుర్తించారు. సీసీ టీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. కోకాపేట సర్వీసు రోడ్డులో ఇలాంటి వరుస ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఇది వరుసగా ఐదవ ఘటన కావడం గమనార్హం. ఒంటరిగా ఉన్న వ్యక్తులను రాబరీ గ్యాంగ్ టార్గెట్ చేస్తోంది.



## బీజాపూర్ ఎన్‌కౌంటర్లకు నిరసనగా
# బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్ట్ పార్టీ

**ఛత్తీస్‌గడ్:** మావోయిస్ట్ పార్టీ నేడు బంద్‌కు పిలుపునిచ్చింది. బీజాపూర్ జిల్లా ఎన్ కౌంటర్లకు నిరసనగా సెంట్రల్ రీజియన్ బంద్ నిర్వహించతలపెట్టింది. తెలంగాణ, ఏపీ, ఒడిషా, ఛత్తీస్‌గడ్ , మహారాష్ట్ర పరిధిలో బంద్‌కు పిలుపునిచ్చింది. దీంతో భద్రాద్రి ఏజెన్సీలో హై అలర్ట్‌కు పోలీసులు పిలుపునిచ్చారు. మావోయిస్టుల ఏరివేత టార్గెట్‌గా భారీగా భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల వేళ కాల్పుల మోతతో ఛత్తీసగఢ్ రాష్ట్రం బీజాపూర్ దద్దరిల్లింది. వరుస ఎన్‌కౌంటర్లతో విలవిల్లాడుతోంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ తరుణంలో సెంట్రల్ రీజియన్ బంద్‌కు పిలుపునిచ్చింది. తెలంగాణ.. ఛత్తీస్‌గఢ్ల సరిహద్దు దండ కారణ్యం యుద్ధ భూమిగా మారింది. ఒక ఎన్‌కౌంటర్ మరువక ముందే మరో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. పెద్దగా కాలవ్యవధి కూడా లేకుండానే దండకారణ్యంలో తుపాకుల మోత మోగుతోంది. మొన్నటికి మొన్న ఛత్తీగడ్ దండకారణ్యంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ మరువక ముందే మరో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్... ములుగు జిల్లా సరిహద్దు కర్రి గుట్టల వద్ద భారీ ఎన్ కౌంటర్ జరిగింది. పోలీస్ బలగాల కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే ఏకే 47.. లైట్ మెషీన్ గన్,12 బోర్ తుపాకులను సోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



# ఏపీలో నేతలపై రాళ్ల దాడి.. జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: ఏపీలో ప్రధాన పార్టీల అధినేతలపై వరుసగా రాళ్ల దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై జరిగిన రాళ్ల దాడి ఘటనలు తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ విషయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఏపీలో కొత్త డ్రామా నడుస్తోందని అన్నారు. ఆయా పార్టీల నేతలను రాళ్లతో కొట్టడం ఏంది? అని ప్రశ్నించారు.

ఏపీలో కూడా కాంగ్రెస్అ ధికారంలోకి రావాలని.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాళ్లతో



కొట్టుకునే వ్యవస్థ ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో స్వయం పాలన వచ్చింది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడంతోనేనని చెప్పారు. ఏపీ సీఎం మీ దగ్గరే ఉన్నారని మీ గల్లీల్లోనే తిరుగుతున్నారని అన్నారు. దేశంలో అన్ని వస్తువుల ధరలు పెరిగి పట్టపగలే చుక్కలు చూస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. రాముడు లీడర్ కాదు.. దేవుడని అన్నారు.

దేశాన్ని అప్పుల పాలు చేయమని శ్రీ రాముడు కోరుకున్నాడా? అని ప్రశ్నించారు. రాముడి పేరు చెప్పి ప్రజలను బీజేపీ నేతలు పరేషాన్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాముడిని బీజేపీ నేతలు మొక్కినట్టు బిల్డప్ ఇస్తున్నారన్నారు. అప్పులు చేసే ప్రధాని తమకు వద్దని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. 65 సంవత్సరాల్లో చేసిన అప్పును.. కేవలం 9 ఏళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డబుల్ చేశారని మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అప్పులను డబుల్ చేయడమా? అని ప్రశ్నించారు.

హనుమంతుడి గుడిలో దీపం పెట్టేది కాంగ్రెస్ కార్యకర్తనేనని చెప్పారు. ఏ బీజేపీ నాయకుడు గుడిలో దీపం పెట్టడన్నారు. తాము కెమెరా లేకుండా దేవుడిని మొక్కుతామన్నారు. దేవుడితో రాజకీయం చేయొచ్చని బీజేపీని చూసి అర్థం అయిందన్నారు. ప్రధాని అయ్యే అర్హత రాహుల్ గాంధీకి మాత్రమే ఉందని చెప్పారు. తాము తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోదీ వచ్చాక బంగారం ధర మూడు రెట్లు పెరిగిందన్నారు. మళ్లీ మోదీ ప్రధాని అయితే బంగారం ధర ఇంకా పెరుగుతుందని.. దేశంలో కాంగ్రెస్ పాలన రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రధాని అయితే అన్ని వస్తువుల ధరలను తగ్గిస్తారని జగ్గారెడ్డి పేర్కొన్నారు.